క్లుప్తంగా

ధీరజ్ రెడ్డికి నివాళి


సమాధి వద్ద నివాళులర్పిస్తున్న ఆకేపాటి

ఒంటిమిట్ట: వైఎస్సార్‌సీపీ ఒంటిమిట్ట మండల అధ్యక్షుడు టక్కోలు శివారెడ్డి కుమారుడు టక్కోలు ధీరజ్ రెడ్డి జయంతి సందర్భంగా రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి ఆయన సమాధికి పూలమాల వేసి శనివారం నివాళి అర్పించారు. ఒంటిమిట్ట మండల నాయకులతో కలిసి రెండు నిమిషాలపాటు మౌనం పాటించారు. అనంతరం అన్నదానం కొనసాగింది. కార్యక్రమంలో ఆకేపాటి వేణు గోపాల్‌రెడ్డి, లంకారామిరెడ్డి, కూండ్ల ఓబు లిరెడ్డి, దున్నూతల లక్ష్మీనారాయణరెడ్డి, పోలి నరసారెడ్డి, నారపురెడ్డి, రామకృష్ణారెడ్డి, శ్రీని వాసులరెడ్డి, పోలినరసింహారెడ్డి, వెంకటకృష్ణా రెడ్డి, ఎర్రయ్యనాయుడు, జంగాల భద్రయ్యనా యుడు, గొల్లా ఓబులేసు, గొల్లా అధినారా యణ, గొల్లా రామయ్య, రాసాల నడిపి చిన్నయ్య, కదరయ్యనాయుడు పాల్గొన్నారు.

ప్రవేశ పత్రాల అందజేత

సంబేపల్లె : సైనిక, పోలీస్ రంగాలకు ప్రతిబిం బాలు స్కౌట్స్ అండ్ గైడ్స్ అని ఎస్ఐ రవి కుమార్ అన్నారు. స్థానిక ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపల్ దిలీప్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సౌట్స్ విద్యార్థులకు ఎస్ఐ ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భం గా ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదల, క్రమశిక్షణతో విద్యను అభ్యసించినపుడే ఉన్నత శిఖరాలకు చేరుతారని తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలు

లక్కిరెడ్డిపల్లి: మండలంలోని కస్తూర్బా, అంబే డ్కర్ గురుకులం, జడ్పీ బాలికోన్నత పాఠశా లల విద్యార్థులకు శనివారం వ్యాసరచన, వక్తృ త్వ పోటీలు నిర్వహించారు. విజేతలకు ఐసీ డీఎస్ సీడీపీఓ జహీరా బహుమతుల ప్రదానం చేశారు. ఆమె మాట్లాడుతూ బాలికలు విద్య, ఆరోగ్యం, పరిశుభ్రత, లింగ వివక్షతపై అవగాహన కలిగి ఉండాలన్నారు. దాద్‌బీ, హుస్సేనమ్మ, రూప, లక్ష్మీ పాల్గొన్నారు.

ఈ నెల 30న ఉరుసు

నందలూరు: నందలూరులో వెలసిన హజరత్ మగ్దూమ్ బాబా దర్గా ఉరుసు ఈ నెల 30, 31వ తేదీలలో నిర్వహిస్తున్నట్లు ఆస్థాన గురు వులు హైదర్‌సాహెబ్ తెలిపారు. ముఖ్య అతిథిగా హాజరుకావాలని ఎంపీపీ మేడా విజ యభాస్కర్‌రెడ్డిని శనివారం ఆయన ఆహ్వానిం చారు. మండల కోఆప్షన్ సభ్యులు కలీము ల్లాఖాన్, తదితరులు పాల్గొన్నారు.

చెత్త రహిత పట్టణంగా తీర్చిదిద్దుదాం


రాయచోటిలో అవగాహనా ర్యాలీ


పుల్లంపేట: ప్రమాణం చేస్తున్న విద్యార్థులు


ఒంటిమిట్ట: సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

రాయచోటి అర్బన్: రాయచోటిని చెత్త రహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మున్సిపల్ కమిషనర్ రవి పిలుపుని చ్చారు. రాయచోటి పట్టణ పరిధిలోని అధికారులు, మహిళా సిబ్బందితో కలిసి శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ అవగాహనా ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం నుంచి ఆర్టీసీ బస్టాండ్ మీదుగా ర్యాలీగా వచ్చి నేతాజీ సర్కిల్ వద్ద మానవ హారంగా ఏర్పడి స్వచ్ఛ దివస్ లక్ష్యాలను తెలియజే శారు. కమిషనర్ రవి మాట్లాడుతూ ప్లాస్టిక్ నిరోధం పై పుర ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు.

శ్రీసాయి ఇంజనీరింగ్ కళాశాలలో

రాయచోటి జగదాంబసెంటర్: ప్రతి ఒక్కరూ భవి ష్యత్ తరాల కోసం ఒక మొక్క నాటి సంరక్షించాలని శ్రీసాయి ఇంజనీరింగ్ కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.సుధాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా రాయచోటి పట్టణంలోని శ్రీసాయి కళాశాలలలో శని వారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సుధాక ర్‌రెడ్డి మాట్లాడుతూ పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అనే నినాదాన్ని ప్రస్తావిస్తూ వాటితో కలిగే పర్యా వరణ ప్రయోజనాలను వివరించారు. ఇన్‌ప్రిన్సిపల్ డాక్టర్ వి.బాలాజీ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి.వెంకట రమణ, కె.రెడ్డయ్య, పావని పాల్గొన్నారు.

ఇంటింటా చెత్త బుట్టల పంపిణీ

సిద్దవటం: మండలంలోని మొహిద్దీన్‌సాహెపల్లె, ఎస్సీకాలనీ, ముమ్మడిగుంటపల్లి, బ్రాహ్మణపల్లి గ్రామాల్లో ఇంటింటా చెత్తబుట్టలు పంపిణీ చేశారు. సర్పంచ్ పాలకొండయ్య, పంచాయతీ కార్యదర్శి సంధ్యారాణి మాట్లాడుతూ పొడిచెత్త, తడిచెత్త సేకర ణలో భాగంగా ఇంటింటా చెత్త బుట్టలు పంపిణీ నిర్వహించామని తెలిపారు. గ్రామంలోకి వచ్చే గ్రీన్ అంబాసిడర్ చెత్త సేకరణ వాహనంలోనే చెత్త వేయాలని సూచించారు.

విద్యార్థుల సైకిల్ ర్యాలీ

ఒంటిమిట్ట: స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఒంటిమిట్ట గ్రామంలో సర్పంచ్ సుజాత ఆధ్వర్యంలో విద్యార్థులు శనివారం సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచిస్తూ ఎంపీడీఓ సుజాతతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పాటూరి గంగి రెడ్డి, ఎంఈఓ బ్రహ్మయ్య, ఎస్ఐ ప్రణయ్‌కుమార్ రెడ్డి, సుధాకర్, శివశంకర్‌రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

నందలూరు: పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని డివిజనల్ పంచాయతీ అధికారి మస్తాన్‌వలి పేర్కొన్నారు. నాగిరెడ్డిపల్లి మేజర్ పంచాయతీలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, ఎక్కడపడితే అక్కడ వేయవద్దని చెత్త వేయవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కెఆర్‌ఎం.ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీఓ సునీల్‌కు మార్, సర్పంచ్ సూర్యనారాయణ, సురేష్, సిబ్బం ది, తదితరులు పాల్గొన్నారు.

సంబేపల్లె: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయం ప్రాంగ ణంలో జిల్లా పంచాయతీ అధికారి రాధమ్మతో కలిసి ఆయన మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మం డల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పుల్లంపేట: ఉపాధ్యాయులు వృత్తి నైపుణ్యం కలిగి ఉండాలని ఎంఈఓ-2 నాగతిరుమలరావు అన్నారు. మండలంలోని అనంతంపల్లి, వత్తలూరు, కొత్తపేట ఉన్నత పాఠశాలల్లో శనివారం క్లస్టర్ సమావేశాలు నిర్వహించారు. అనంతరం ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులచే ప్రమాణం చేయించి సైకిల్ ర్యాలీ చేపట్టారు.

విద్యార్థులకు ప్రతిభా అవార్డుల ప్రదానం


నగదు అందజేస్తున్న జడ్జి పిజే.తేజసాయి

రైల్వేకోడూరు: వ్యాసరచన పోటీల విజేతలకు శని వారం ప్రతిభా అవార్డులు ప్రదానం చేశారు. రైల్వేకో డూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.భాస్కర్‌రెడ్డి తన తండ్రి సుబ్బారెడ్డి జ్ఞాపకార్థం అందించిన బెస్టు స్టూడెంట్ అవార్డు, నగదును రైల్వే కోడూరు సివిల్ జడ్జి పిజే.తేజసాయి విద్యార్థులకు అందజేశారు. అనంతరం కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. రైల్వేకోడూరు బార్ అసోసియే షన్ అధ్యక్షుడు వెంకటరామరాజు, న్యాయవాదులు శంకరయ్య, రమేష్, మహేష్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి


మాట్లాడుతున్న ఎంఈఓ ఈశ్వరయ్య

చిట్వేలి: ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయ డానికి క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహిస్తు న్నట్లు ఎంఈఓ ఈశ్వరయ్య పేర్కొన్నారు. స్థానిక విద్యా వనరుల కార్యాలయంలో మండలంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో బాధ్యతలు చేపట్టిన ఉపాధ్యాయుల పరిచయ కార్యక్రమం శనివారం జరిగింది. ఎంఈఓ ఈశ్వరయ్య మాట్లాడుతూ ఉపా ధ్యాయ వృత్తి ఉన్నతమైందని, ప్రతి విద్యార్థి ఉన్నత యికి ఎదిగేలా కృషిచేసి విద్యార్థుల సంఖ్య పెం చాలని సూచించారు. కాంప్లెక్స్ దుర్గరాజు మాట్లా డుతూ ప్రతి ఉపాధ్యాయుడు సమయపాలన పాటించాలన్నారు. సీనియర్ ఉపాధ్యాయుడు కామాటం వెంకటేశ్వర్లు, భాస్కర్‌రెడ్డి, సోఫియా, సతీష్, శ్రీనివాసులు, వెంకటరమణ, లక్ష్మీదేవి, కళా వతి, రమాదేవి, సుహాసిని, పాల్గొన్నారు.

కొండూరుకు బస్సు నడపాలి

రాజంపేట: పెనగలూరు మండలం కొండూ రుకు ఉదయం ఆర్టీసీ బస్సు నడపాలని ఎస్టీయూ కన్వీనర్ పిల్లి రామకృష్ణ కోరారు. రాజంపేట ఇన్‌చార్జి డీఎం మాధవీలతను శనివారం ఆయన కలిసి వినతిపత్రం అందజే శారు. ఆయన మాట్లాడుతూ కొండూరుకు ఉదయం 8 గంటలకు, తిరిగి మధ్యాహ్నం 3.30 గంటలకు బస్సు నడిపేలా చర్యలు తీసు కోవాలని కోరారు. ఇన్‌చార్జి డీఎం సానుకూ లంగా స్పందించారని తెలిపారు.

పోస్టర్ ఆవిష్కరణ

రాయచోటి జగదాంబసెంటర్ : అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి పట్టణంలోని కలెక్టరే ట్‌లో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ పర్యావరణ అనుకూల దీపావళిపై శనివారం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ ప్రజలందరూ దీపావళి పం డుగను ఆనందంగా జరుపుకోవాలని కోరారు. దీపావళి పండుగ పర్యావరణానికి అనుకూలం గా ఉండేలా చూసుకోవాలని ప్రజలకు ఆయన సూచించారు. అధికారులు పాల్గొన్నారు.

పీపీపీ విధానంతో పేదలకు వైద్య విద్య దూరం

– కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో గడికోట శ్రీకాంత్‌రెడ్డి


సంతకాల సేకరణ కార్యక్రమంలో గడికోట శ్రీకాంత్ రెడ్డి, స్థానికులు

రామాపురం: వైద్య విద్యను కార్పొరేట్‌కు అప్పగించే కుట్రలో భాగంగా చంద్రబాబు ప్రభుత్వం పనిచే స్తోందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడి కోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. మండలంలోని బం డపల్లి, కుమ్మరపల్లి గ్రామాల్లో రచ్చబండ నిర్వహిం చి మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లడుతూ పేదలకు వైద్యం అం దాలనే లక్ష్యంతో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తే, వాటిని తన బినామీల హస్తాల్లోకి చంద్రబాబు తీసుకెళ్తున్నారని ఆరోపిం చారు. ఎన్నికల ముందు కూటమి నాయకులు తీర్చలేని హామీలతో మభ్యపెట్టారని, అధికారంలోకి వచ్చాక వాటిని విస్మరించారని పేర్కొన్నారు. కోటి ఆశలతో ఓటు వేసిన యువతకు నిరుద్యోగ భృతి, 18 ఏళ్లు నిండిన మహిళకు నెలకు రూ.1500 ఇవ్వలే దన్నారు. టమాటా, కర్బూజా, పచ్చిమిర్చి, ఉల్లి పం టలకు గిట్టుబాటు ధర కల్పించలేదని ఆరోపిం చారు. కాలేటి వాగు పూర్తిచేసి వెలిగల్లు ద్వారా రామాపురంలోని అన్ని గ్రామాలకు నీరందించాల న్నదే తన కల అన్నారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని బీమా కంపెనీకి అప్పగించారన్నారు. తమ సమస్యలు తీర్చలేదని పీహెచ్‌సీ సిబ్బంది, విద్యుత్తు, సచివా లయ ఉద్యోగులు, ఒప్పంద సిబ్బంది నిరసన బాట పడుతున్నారన్నారు. ప్రజల గొంతుక వినిపించేం దుకు కోటి సంతకాల సేకరణ చేపట్టామన్నారు. అనంతరం వివిధ గ్రామాల ప్రజలు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలను శ్రీకాంత్‌రెడ్డి ఆత్మీయంగా పేరు పేరునా పలకరించి అభిప్రాయాలను సేకరించారు. వైఎస్సార్‌సీపీ మళ్లీ అధికారంలోకి వస్తే కార్యకర్తలకే పెద్దపీట వేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సా ర్‌సీపీ నాయకులు రవిశంకర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, నదిపిరాళ్ల రామ్‌బసిరెడ్డి, రమణ, అమర్నాథ్‌రెడ్డి, రమణ, గోర్ల శంకర్‌రెడ్డి, గోర్ల రాజశేఖర్‌రెడ్డి, గోర్ల రాజీవ్‌రెడ్డి, సూరం వెంకటసుబ్బారెడ్డి, సగినాల శివ శంకర్, వేంపల్లిబాషా, సహదేవరెడ్డి, రెడ్డప్పరెడ్డి, జయరామరెడ్డి, రాజారెడ్డి, మోహన్‌రెడ్డి, కొండారం గారెడ్డి, రఘునాథరెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి, భరత్‌రెడ్డి, వేదాంతరెడ్డి, బసయ్య, రెడ్డయ్య, లక్ష్మయ్య తదిత రులు పాల్గొన్నారు.

భూ కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి


తహసీల్దారుకు విన్నవిస్తున్న సీపీఐ నాయకులు

చిట్వేలి: తిమ్మాయపాలెం రెవెన్యూ పరిధిలోని గట్టు మీదపల్లి సర్వే నెంబరు-2లో భూ కబ్జా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య, మండల నాయ కులు తిప్పన ప్రసాద్ కోరారు. తహసీల్దారు స్వం దన రెడ్డిని శనివారం వారు కలిసి వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గట్టు మీదపల్లి సమీపంలోని భూమి విలువ లక్షల రూపా యలుగా ఉందని, రాజకీయ నాయకుల అండతో ఆ భూమిని కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. రెవెన్యూ వారి అండదండలు ఉండడంతో యథేచ్ఛగా ఆక్రమ ణలకు పాల్పడుతూ అమ్ముకుంటున్నారని ఆరోపిం చారు. రెవెన్యూ అధికారులు స్పందించి కబ్జాదారు లపై చర్యలు తీసుకొని భూమిని స్వాధీనం చేసుకో వాలని కోరారు. సీపీఐ ఆధ్వర్యంలో ఎర్రజెండాలు పాతి అర్హులైన నిరుపేదలకు పంచుతామని హెచ్చ రించారు. చెంచయ్య, వెంకటరమణ పాల్గొన్నారు.

శాస్త్రీయత పెంపొందించేందుకే సైన్సు పరీక్ష


పరీక్షలు రాస్తున్న విద్యార్థులు

పుల్లంపేట: మండలంలోని కొత్తపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సైన్స్ చెకుముకి టాలెంట్ టెస్టు నిర్వహించారు. ఎంఈఓ చక్రధర్ రాజు, ప్రధానోపాధ్యాయుడు బడే అక్బర్ బాషా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి టాలెంట్ టెస్టులో పాల్గొని మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చాటాలన్నారు. శాస్త్రీయత పెం పొందించుకొని శాస్త్రవేత్తలుగా ఎదగాలని కోరారు. ఇంద్రావతి, మల్లికార్జున, వెంకటరత్నం, ప్రసాద్ రెడ్డి, సాయిరాం, చంద్రశేఖర్‌పాల్గొన్నారు.

శాస్త్రీయతను పెంపొందించుకోవాలి

వీరబల్లి: సమాజంలో శాస్త్రీయతను పెంపొందించి.. ఆలోచించేలా తోడ్పాటు నిచ్చేందుకు ప్రతిభా పరీ క్షలు నిర్వహిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయులు వల్లూరు జయన్న అన్నారు. మట్లి పెద్దూరు ఉన్నత పాఠశాలలో శనివారం చెకుముకి ప్రతిభా పరీక్ష ప్రశ్నపత్రాలను ఆయన విడుదల చేశారు. ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.